చాటువూ - తెఱచాటువూ

జి. వి. సుబ్బారావు

ఏవనితల్ మముందలంప నేమిపనో తమరాడువారుగా
రో వలపించు నేర్పెఱుఁగరో తమ కౌఁగిటిలోన నుండగా
'రావది యేమిరా విజయరామ' యటంచు బిలుదూచి బల్మిసైఁ
దీవరకత్తెనై పెనఁగి తీసుకవచ్చితినా తలోదరీ!

లతాగుల్మము

ఆహా! భోగంపడుచా! ఎంత ముద్దులొలొల్కే పద్యం చెప్పావే నీవు! మాట మాటకు చాంతాడంత వ్యాఖ్యానాలు చేయటానికి పుంకొల్పుతున్నవే నన్ను! భగవద్గీతలకు కొంతకాలానికన్నా ముగిస్తుందేమో కాని నీ గీతలకు ముగియుదేమో నని జంకుతున్నాను నేను! బుద్ధదేవుడి పన్ను స్వర్ణపేటికలో దొరికితే బౌద్ధ మతస్థుల కెంత ఆవేశం కలుగుతుందో అంతకన్న వేయిరెట్లు ఈ ప్రేమపిపాసికి కలిగించావే నీవు! నీ రసస్థితి గుర్తించాను, నీ వాగమృతాలు చవిచూచాను, నీ కవిత్వానికి "అచ్చరనచ్చలేంటి అచ్చరకో ట్లిచ్చేసినా" తీసికెళ్లు. అవును!! ఎవరైతేమటుకు, అసలు నీవూ నెత్తడ మెందుకు? స్త్రీత్వోవను నీవు బ్రతుకుతున్నావే! ఎవరిజోలికైనా పోతున్నావా? లేదే! పైగా అందటూ నీజోలికే వస్తూవుంటే! ఎవరింటికైనా పట్టుమని ఓ శుభానికి పేరంటమేమన్నా పోతున్నావా? లేదే! ప్రతి పోరగాడు ముడుపులు చెల్లించుకోటానికి నీ యింటికే వస్తూవుంటే!

పైకి అందటూ నీకులాన్ని అన్నివిధాల తిట్టి దుమ్మెత్తిపోసేవారే; లోపల మళ్లా నీ కొంగైనా తగిలితే చాలునని వ్రేలు కొఱుక్కునేవారే. పైన పటారం, లోపల లొటారం!

పగటిపూట నువ్వో కళావిహీన మైన పాడు దేవాలయానివా! రెండు సంధ్యల మధ్యా కళాప్రపూర్ణమైన కామ దేవాలయానివా! అక్కడ ఒక్క దినమైనా నిమీలించనివాళ్లు దినదినం నీ సన్నిధానంలో నిర్వృతిజెంది పరబ్రహ్మానుసంధానం పొందుతున్నారా! ఒకప్పుడు నీవు కావాలీ! మఱోప్పుడవసరం లేదూ? మంటబడి, దుమ్ము ధూళిలో గలిసి అంతర్ధాన మైపోవాలీ! బాగుంది! బాగుంది! ఇకమీద సృష్టికర్తను, దీనికైనా నిన్ను గురించి ప్రత్యక్షం చేసుకొని నీకులానికి అమరత్వం ప్రసాదించేటట్లు వరం లాక్కొస్తాను—కంట నీ రెట్టకు— పగలైనా కళ్లబడకుండా వుంటే యీ శాపాదపులు శరాదపులు కొంత తప్పుతాయేమో నీకు!

పిచ్చిపిల్లా! నీ వ్వలా పన్నుబిగించి నీ హైన్యంకొద్ది, ఇంత నిష్ఠురంగా పలికితే, నా మనస్సుకూడా చివుక్కుమన్నది సుమా! ఈజవాబు ఓ కులస్త్రీకి, అందులో ఓ వుత్తమ రాజకన్యక కన్న సంగతి మఱచినట్లున్నావు. ఈ మాటలు వింటే ఆ యిల్లాలి హృదయం వ్రక్కలై పో దనుకున్నావా? ఏమో!

అనుకొనేవుంటావని నావూహ. నీ నాలిక, మఱిచాను - నీహస్తం, ఎంత తీవ్రించిందో, నీ హృదయం అంత ద్రవించేవుండాలి, నువ్వూ ఓ స్త్రీవే గనక. తలుపేసుకొని మెత్తెక్కి శయ్యమీద వ్రాలి పశ్చాత్తాపంతో నీవు వెక్కుతూవున్నప్పుడు నీ కంటినీరు తుడిచాను, మఱిచావు కాబోలు! క్రొమ్ముడి సడలి, పాన్పున బడిన చామంతిచెండు, దాని నేవళం వాసిపోకుండా యీ దినంవఱకు నా మనఃపేటికలో దాచివుంచాను.

టక్కరుదానా! "వలపించు నే స్వైరు గరో" అని ఎంత సులభంగా అన్నావే నీవు! వలపించటం మీ స్త్రీజాతికంతా ఓ విలక్షణ మేగా. పరమేశ్వరుడు దీన్ని చెయిజార్చే విశ్వాన్ని నడిపిస్తూ ఈదినం వఱకు కొంత అప్పుడప్పుడూ చింతిల్లుతున్నాడు! కష్టపడి అయినా కొంతకృషిచేసి వలపించటం చాతైన వారికూడా ఇదేగతి పట్టిస్తున్నావుగా! దీని కేం జవాబిస్తావు? పోనీ లే! ఆ సంగతి వదుల్తాను, చిక్కు గల ప్రశ్న గనక. ఇంత మాత్రమైనా దీని కీలకం కొంత చెప్పావు: అందుకు సంతోషం. కాని, పిల్లా! నీ వన్న వలపించటం కొంతవఱకు చాతకావచ్చు నేమో కాని, దాని నేర్పరితనంగాని, పని తనం గాని కులాంగనల కెలా లభ్యమౌ తాయే? ఆ పాండిత్య శౌండిత్యాలు మీ సొమ్మే! నాలుగువేదాలూ అగ్రజాతి కెలా దాపుడుధనమో, రతీపతులు పలవరించిన కామవేదం మీకు పైగా సర్వస్వామ్య సంక లితం. ఎంత వేడినా ఇతర గృహాలకు వేంచేయని ఆ దేవుళ్లు మీ యిండ్లకు ద్వార పాలకులై నిలబడతారు. లలితకళల నుపా సించమనీ, వాటి కుద్దీపన మొసగమనీ మీగురుదేవులవరం మీకు. పరమయో గులకూడా లభ్యం కాని బృందాధి నాథుడు మీయిళ్లల్లో ప్రేమసుధలు ప్రచ్చి లించి మీకు గిలిగింతలుపెట్టి మందహాసా లను చేస్తున్నాడు భూలోకంలో స్వర్గీయ విహారాలు మానవుడు మీ గృహాల కల్పించుకొని దేహయాత్రాతపాన్ని అప నయించుకొంటున్నాడు. సహాయసంపత్తులు ఇన్ని గల్గిన మీకుగాని అచ్ఛమైన కుటుంబి నుల కెలా లభ్యాలే ఆ నేర్పరితనాలు?

నిజం! నిజం! ముమ్మాటికీ నిజం! నే సాక్ష్యంకూడాను. నీ విల్లూ దూఱలేదు— బలవంతమూ చేయలేదు—పెనగనూలేదు— మఱీవచ్చి, నీ యింటికి యీడ్చుకొనీ రా లేదు—అతగాడే వచ్చాడు! అందులో యెలావచ్చాడు? ఏదో ఓసూదంటురాయి లోహాన్ని ఆకర్షిస్తే అ దెలా రివ్వున పోయి అతుకుతుందో, అలాంటివేగంతో నే నీభాసా సాన్నిధ్యానికి దాసోహమంటూ వచ్చాడు. దీనికి ని స్నేమాత్రం నిందించటం లేదు. తప్పంతా రాజుదే. ఈషణ్మాత్రమైనా నీది కాదు.

* * * *

తోడి భూపాలుడి బిడ్డను చేపట్టాడు— చంద్రబింబాన్ని హసించే దివ్యమంగళవిగ్ర హాన్ని. సాటిరాజకొడుకు లెందఱో కళా వతిని వరించినా, అందఱికీ మిన్న ఇతగాడే అంటూ విజయరామున్నే వరించింది. ఇంతకు ముందు ఎందఱు రాజకన్యలో చూచు

న్నాడు; నచ్చలేదు. తనను సకల కళాభిరాముణ్ణి, తప్పక చేపట్టుతుందనే ఆశతోనే స్వయంవరానికి వెళ్లాడు. కోర్కెలు ఫలించినాయి. తానో మధ్యందిన సూర్యబింబంలా దేదీప్యమానంగా వెలిగిపొయ్యాడు. తోడివారల తలవంపులు చూచి లోలోన కొంత ఆనందతరంగాలకూడా లోనయ్యాడు. తన రాజధానికి శుభముహూర్తాన వేంచేశాడు—వేలవేల దివ్వటీలతో: ఆబాలగోపాలం ఆనందసాగరంలో స్వేచ్ఛాజలకాలాడారు.

కళావతి పుట్టినింటిని వదలి మెట్టినింటికి వచ్చింది. తన రక్తాన్ని అర్పనమిచ్చి విజయరాముని వంశాన్ని నిలపటానికి వుత్సహించి ఉవ్విళ్లూరుతూ సాగివచ్చింది. తల్లిదండ్రుల ఆశీస్సు లందుకొని, పేరంటాండ్ర కుంకుమ పెట్టుకొని, రాజబంధువుల ఆనందబాష్ప ప్రవాహాన బడి మైమఱచి ఇల్లువదిలింది. అన్నగారు రాజసింహుడు "అమ్మా వెళ్లుతున్నావు గాని, ఇది పూసపాటివారి కోవ సుమా! కడుజాగ్రత్తగా మెలగాలి! మన వంశమర్యాద నిలబెట్టాలి." అని చెప్పిన హెచ్చరికలుకూడా ఓ తన్మయావస్థలోనే అందుకుంది.

*　　*　　*　　*

ఇప్పుడు మఱో రాజభవనం తన స్వగృహమైంది. తన శోభనగృహం దేదీప్యమానంగా వెలిగిపోతూవుంది. పరిచారికలంతా అమిర్చి సిద్ధం చేశారు. సుగంధద్రవ్యాల భుగ్గుఁలతోను, వింతవింత వెలుగులతోను, ముత్తైదువుల గిలిగింతల నవ్వులతోను పుష్పశరుడు ఆహ్వానింపబడి చోటుదొరక్క అంతటా తారట్లాడుతున్నాడు. రాణీవారివ్వబోయే కానుకలకు అందఱూ ఉఱ్ఱూట్లూగుతున్నారు. కాని ఇంతవఱకూ రాజు రాలేదు. శయ్యాతలాన కళావతి కొంత మోము ఎత్తి దివ్యాభరణశోభితమై ఉదయించే శశిబింబంలా ఆచిన్నికళాప్రపంచాన్ని ముంచివేస్తూవుంది. కాని రాలేదు రాజింకా. సౌందర్యంమిసమిసలాడుతూ కుబుసాలు విప్పి కళావతిని ఆవరించివేసింది. రతీదేవని వచ్చిన పుష్పశరుడు తన బాణాన్ని శయ్యమీదవుంచి వొదిగి దవ్వుల నిలబడ్డాడు. వయసుగేహినులుకూడా తమ మొదటిరేయి జ్ఞప్తికి వచ్చి, కళావతిని చూచి మైమఱచి పులకించుకొంటున్నారు. రసతరంగాలు భావప్రవాహం మీద తుంపురులు గట్టి వెల్లివిరిసిపోతున్నాయి. అన్నా, రాజింకా రాలేదు! ముహూర్త మేమో మించిపోయింది!

హృదయం వేచివేచి వేగిరపడి స్తంభించిపోయింది కళావతికి. ఎట్టకేలకు గుండె రాయిచేసుకొని ప్రక్క నున్న రదనికను పిలిచి "శ్రీవారు ఆలస్యంగా వేంచేస్తారని కబురు వచ్చినట్లు దళితికి చెప్పి, వెంటనే తమతమ కానుకలను స్వీకరించి తమ గృహములకు పోవలసినదిగా నాఆజ్ఞ" అని తన నిశ్చితం తెలిపింది. తెప్పపాటుకాలంలో కళకళలాడుతూవున్న రాజభవనం నిర్మానుష్యమైపోయింది.

కొంతసేపటికి రాజుగారి ఆంతరంగిక మిత్రుడు మైత్రేయుడుమాత్రం రివ్వురివ్వున నడుస్తూవచ్చి శోభనగృహంముందు నిల

బడ్డాడు. సవ్వడి విని రదనిక బైటికివచ్చింది. సంజ్ఞాసంభాషణ కొంతజరిగింది. "నే చెప్పలేదుటే రదనికా, పూసపాటివారికి వేశ్యాసంపర్కం పారంపర్యావస్తూంది. పానకంలో పుడకలా యీ విలాసవతి యెక్కడదాపరించిందే సిద్ధాన్నాన్ని కొనగోట చిమ్మెయ్యటానికి? ఏమిటి కర్తవ్యం?" అన్నాడు మైత్రేయుడు. ప్రశీతమారుతం తగిల్తే గుండె ఎలా ఝల్లుమంటుందో ఉజ్వలానందమయమైన శయ్యాసదనం అలా వణికి నిర్జీవమైపోయింది. నిర్విణ్ణయై పాన్పుమీద వ్రాలిపోయింది కళావతి. పుష్పాలు, సుగంధద్రవ్యాలు కమ్మతావులు కమ్మటం మానేశాయి. చిలకబడ్డ శ్రీగంధం తటాల్న వెలవెలబోయింది. పుష్పబాణుడు తొంగిచూచి తన అస్త్రాల్ని చేజిక్కించుకొని అంతర్ధాన మయ్యాడు. తలుపులు మూయబడ్డ అమ్మవారి దేవాలయంలా అంతా హఠాత్ స్తంభితమైపోయింది. తొంగలిరెప్పలను తొలగత్రోస్తూ కన్నీటిధారతో కళావతి భవిష్యత్తును చెండాడి చూస్తూంది. "అమ్మా, విలాసవతనే తొత్తింటికి రాజుగారు వేంచేశారట" అంది రదనిక గద్గదస్వరంతో. "విధి నెవ్వరూ తప్పలేరే రదనికా! నన్నీ దుఃఖం అనుభవించమని వుంటే, ఇతరుల నని లాభం లేదే. సరే! రాజీగుమ్మం తొక్కేవరకూ ఈ మందిరం వదిలిరాను. భోజనసౌకర్యాలన్నీ ఇక్కడే నాకు యేర్పాటు" అంది కళావతి.

* * * *

ఆరుమాసాలు గడిచి ఏడో మాసం సగం జొరబడ్డది. మనోవ్యథచేత కళావతి కృశీభూతురాలైంది.



"ఇక నే నోపలేనే రదనికా! చీకటిపడ్డ తక్షణం ప్రచ్ఛన్నంగా నీవు విలాసవతి యింటికి వెళ్లి, యీవొక్క రాత్రికైనా..."

ఎన్నిదినాలు చూచినా తన రాణీవాసం వైపు రాజు కన్నువేయటమే మానేశాడు. తానోగొప్పయింటిబిడ్డకు భావ చేసి కల్యాణం చేసుకొన్న వృత్తాంతం మఱచేపొయ్యాడు. విలాసవతి తగులాటమే రాజగేహాన్ని శూన్యగేహాన్ని చేసి కళావతిని శోభనమందిరంలో ప్రవాసిని చేసిందని రాజ్యమంతా మ్రోగిపోయింది. ఎదుటపడి "నాథా! ఆనాడు సూత్రధారణ చేసి తమపట్టణం తీసుకొనివచ్చిన ఈ దీనురాలిని గుర్తింతురా" అని వేడుకొనుటకైనా రాజదర్శనమే కాలేదు.

వియోగాగ్ని రగులుకొనిరగులుకొని కళావతి నాపరించివేసింది. "నా నాథుడిక రాడు" అనే నిరాశ పూర్తిగా నాటిపోయింది. ఆనాడు బిరుదునిశానీలను క్రిందపెట్టిన మదనుడు కసిదీఱ తన గుఱికి నిర్దయపెట్టసాగెను. గత్యంతరం లేక, అభిమానాన్ని చంపుకొని, అసురసంధ్యవేళ తన చేటిని పిలిచి "ఇక నే నోపలేనే రదనికా! చీకటిపడ్డ తత్క్షణం ప్రచ్ఛన్నంగా నీవు విలాసవతియింటికి వెళ్లి, యీ వొక్క రాత్రికైనా శ్రీవారు ఇక్కడకు వచ్చునట్లు చేయుమని నా వేడుకోలుగా తెల్పవే" అంది.

రద—అమ్మా! ఎంత తప్పు! మీరేమిటి, తొత్తుకూతురికి కబురంపట మేమిటి! తగదమ్మా యీ యోచన.

కళా—నిజమేనే. కాని మఱేం చేయమంటావు? ఈదినం నానాథుణ్ణి ఏవిధంగానైనా కంటచూడక నే బ్రతకలేనే!

రద—అమ్మా! కాని ఆ మాయలాడి ముండయింటికి నన్ను వెళ్లమంటారా?

కళా—ఇది నీపని కాదు గదా? నా అవసరం. నువ్వో దూతికవు. నేనూ నిన్ను పంపుతూంది. నా నాథుడే దాని యింటికి వెళ్లుతూఉంటే నీ కేం తలవంపు లుంటాయే ఇందులో?

రద—అమ్మా! సరే వెళ్తాను గాని వుత్తర మేమన్నా వ్రాసియిస్తారా?

కళా—ఏమీ యివ్వను. నేను చెప్పిన మాటలు మాత్రం నీవు చెప్పు. అంతే చాలును.

రద—ఆలాగే తల్లీ! ఆలాగే! వేళ్ల కూడా అవుతూంది. సెలవుపుచ్చుకుంటాను.

అంటూ అధరాన్ని పైపంట నొక్కి మోమువంచి బొటనవ్రేలితో రత్నకంబళాన్ని తాటిస్తూ నిలబడ్డది. కళావతి తన చంద్రహారం తీసి రదనిక మెళ్లోవేసి "ఇది నీది" అని భుజాన్ని తట్టింది.

* * * *

ప్రదోషకాలమైంది. నిండుచంద్రుడు తూర్పున వుదయించి తనబారి తప్పించుకొని పరువిడుతూవున్న నిశాదేవిని బాహువల్లరులతో చాచి వొడిసిపట్టుకొంటున్నాడు. రాజవీథులలో మనుష్య సంచారము పలచ

బడ్డది. ప్రచ్ఛన్నవేషంతో రదనిక తనయిల్లు బయల్దేరింది. మార్జాలం ఒకటి తటాల్న ఎదురై వెనక్కు తిరిగి వచ్చినతోవనే పారిపోయింది. "ఏం దుశ్శకునమైందే ఈదినం! ఇంతకన్న మంచిశకునం ఇప్పుడెలా అవుతుందిలే! ఓ మార్జాలం మఱో మార్జాల మింటికి నన్ను ఆహ్వానించి వెంటతీసుకువెళ్లుతూంది. ఇందులో తప్పేముంది? అంతా సరీగ్గానే కుదిరింది" అనుకున్నది రదనిక.

మార్గానపడి కొంతదూరం పోయింది. ప్రచ్ఛన్నవేషంతో తన నాథుడు త్రోవలో కనపడి, వెన్నంటి మందమందంగా పరిక్రమిస్తూ విలాసవతియింటికి త్రోవసూపిస్తున్నాడు. కొంతసేపటికో రెండంతస్థులమేడ సమీపించేవఱకు "ఒసే! ఇంటిదానా! దానిల్లిదే. ఈ క్రీసీడను ఆసరా చేసుకొని నక్కుంటాను. త్వరలో కార్యం పూర్తిచేసుకురా— ఊరికే సోదిపెట్టుకోక" అన్నాడు వసంతుడు. రదనిక రివ్వున గృహంలోకి దూరింది.

మొగసాల్లో వేశ్యమాత కనకవల్లి యెదురై "అమ్మా! ఎవరు మీరు?" అంది.

రద—నివ్వా విలాసవతి తల్లివి?

కన—అవునమ్మా నేనే. కూర్చోండి.

రద—తొందరపనుండి వచ్చాను. నే కూర్చుంటే ఎలా? మీ అమ్మాయి వుందా ఇంట్లో?

కన—ఆహా, వుంది. మేడపైన గదిలో తలదువ్వుకుంటున్నారు-అక్కా చెల్లెలూను. రెండు ఝాములనుంచీ అదేపనమ్మా. నేనూ ఇంతకన్నా ఎక్కువ వెలిగించినదాన్నే. ఏం సింగారాలమ్మా, కూటికీగుడ్డకూ కొఱగానివి?

రద—ఏం, అలా అంటావు! ఎవరో జుగారేమో చేపట్టారటగా, మీ అమ్మాయిని? సరే! అందుకే అనుకోరాదూ!

కన— చేపట్టాకు లెండి! కాదన్నానా? కాని, అమ్మా! ఓ రహస్యం చెబుతాను, వినండి—పేరూ ప్రతిష్ఠలకే గాని నిజమైన సుఖం తక్కువ. ఎప్పుడూ ఏదో మర్యాదా కోసం, హడావుడీ హంగామాలకోసం గుంజాటన లాడుతు చస్తూ వుండవలసిందే: నిజంగా నమ్మరు గాని, నలిగి నర్కోరు పడినాను ఈ ఆరు నెలలనుంచీ.

రద—కాదూ మఱి! యీవయస్సులో నడుము వంచి చాకిరీ చేయాల్నంటే ప్రాణం మీదికే వస్తుంది. ఇదేనా మేడపైకి దోవ? వెళ్లి అమ్మాయితో మాట్లాడివస్తాను. మీకేం లే అమ్మా, అంతా నిక్షేపంలా జరుగుతూవుంటే!

అంటూ మెట్లెక్కి హృదయంలో దడ నాపుకొంటూ, ఓ నవ్వులధ్వని నాధారం చేసుకొని, వారశయ్యాసదనం చేరి ద్వారంవద్ద నిలబడ్డది. శబ్దంవిని కోడెత్రాచు పిల్ల రూపావతి తళుక్కున తొంగి చూసి

బెళుకున్న వెనక్కు తిరిగి "అక్కా! ఎవరో భాగ్యశాలి వచ్చారే నీకోసం" అంది. ఎదుటి గోడమీదున్న చిత్రపటం తదేకంగా చూస్తూ నిలబడ్డది రదనిక. "ఈ సమయంలో మనింటి కొచ్చే భాగ్యశాలి యెవరుంటారే పిచ్చిదానా" అంటూ తొంగితొంగి వచ్చి విలాసవతి వామహస్తంతో ద్వారబంధం పట్టుకొని దక్షిణహస్తంతో తల్లో పూలు సవరించుకొంటూ పాలిండ్ల పొంగుతో నిలబడ్డది. "అమ్మా, రండి లోపలికి. ఏదో అవసరం మీద వచ్చినట్లున్నారు మీరు. అనుమానించక లోపలికి రండి. ఓసే రూపా! నీవు క్రిందికి పో. వేళ్ల కాలేదుకాని వస్తారేమో వెంటనే పైకొచ్చి చెప్పు సుమా!" అంది. రూపావతి క్రిందికి దిగిపోయింది. రదనిక గదిలో ప్రవేశించి శృంగార రసపోషణ కచ్చెరువొందుతూ అలంకారసముదాయాన్నంతా పరిశీలిస్తూ నిలవబడ్డది బలవంతం మీద ఓశయ్యాతలాన చేరి.

రద—అమ్మాయీ! నివ్వేనా విలాసవతివి?

విలా— ఔనమ్మా. అసలు పేరేమో రంగనాయకి.

రద—ఇప్పుడు క్రిందికి వెళ్లిన పిల్ల?

విలా—నా చెల్లెలు రూపావతి. దాని రెండో పేరు కృష్ణవేణి.

రద—ఆలాగా! క్రింద నొక్కనపడ్డ మనిషి నీ తల్లిగారన్నమాట.

విలా—ఔను. దానిపేరు కనకవల్లి.

రద—అసలు సంతానమా, పెంపుడా?

విలా—నేనేమో సంతానమూ, మా చెల్లెలు పెంపుడూనూ.

రద—అందుకనే ఇద్దర్లోను వర్చస్సులో ఇంత తారతమ్య ముంది. పిల్లా! నీది అచ్చమైన వైష్ణవకళ సుమా!

విలా—నాతండ్రి భట్టాచార్యులవారని చెప్పింది మాఅమ్మ. మొన్న మొన్ననేగా అమ్మా వారు పరమపదించింది.

రద—ఆ-ఆ. రాజగురువులు శ్రీమాన్ పెరుమాళ్ల రంగనాథ భట్టాచార్యులవారా?

విలా—మీరు నాలో చూసిన కళ లేమన్నా వుంటే ఆ గురుప్రసాదమే అనుకుంటాను.

రద—సందేహమేముంది? ఇప్పుడు వారి కవళికలు ఎన్నో నీలో వ్యక్తమౌతూ వుంటే?

విలా—(ఊరకుండును)

రద — శ్రీవారు విజయరామరాజు గారు గురువుల మతధర్మాలు అనుసరించినా అనుసరించకపోయినా ఈనాటికి వారి ప్రసాదాన్నైనా స్వీకరించి వారి ఆత్మకు శాంతి చేకూరుస్తున్నారు. సద్గురువులు ఏవిధంగా

నైనా తమ దక్షిణను రాబట్టుకొంటారు సుమా!

విలా—ఇదంతా వారి ఆశీఃప్రభావమని వారికి దినమూ ప్రణమిల్లుతూ వుంటాను.

రద—వారి వుత్తమగుణాలే నీకు పట్టుబడివుండాలి. సరేకాని, అమ్మాయీ, మనసిచ్చి మాట్లాడుతున్నావు గనుక అడుగుతాను. ఈవిషయం రాజుగారికి తెలియదన్నమాట.

విలా—ఏమాత్రం తెలియదు. మా అమ్మ నాచాత ఒట్టేయించుకుంటే?

రద—రాజుగారు చాలా బుద్ధిసూక్ష్మం కలవారని వింటాను. వారి కేం సమాధానం చెప్పావు?

విలా—నాది అగ్రజాతి కోవ అని మాత్రం చెప్పాను. అటుపైన వారు నన్నేం బలవంత పెట్టలేదు.

రద—సరేకాని, ఎన్నేళ్లే అమ్మాయి నీకు?

విలా—మాఅమ్మలెక్క పదహారు, నా లెక్క ఇరవై.

రద—మఱి రాజుగారి లెక్క?

విలా—నామాట నమ్మితేగా వారు? వారి కెప్పుడూ నే నో సవోఢనేట.

రద—ప్రేమ కలా అనిపిస్తుందే పిల్లా. ఇదే కాదు, ఈ విశ్వమంతా ఒకేస్థితిలో ఆగిపోయి ఉన్మత్తనృత్యం చేస్తూన్నట్లు కనిపిస్తుంది. నువ్వు నిజంగా భూలోకరంభవే! సందేహమేముంది? నీ సౌందర్య సుధల్లో జీవులను స్నానాలాడిస్తావు. నాకే నీమీద ఓ వింతమరులు కలిగితే, రసికశిఖామణులు రాజుగారి క్కలగట మేం లెక్క?

విలా— అమ్మా, తమరు నా మీదుండే దయవల్ల అలా అంటూవున్నారు గాని, నా సౌందర్యం ఏపాటిది? నాకంటె నిజమైన రంభ లెందఱో యీ భూలోకాన వున్నార. అంతెందుకు, ఈ పట్నంలో లేరా?

రద—లేరని ముమ్మాటికీ నిశ్చయంగా చెప్పగలను.

విలా—మీ రాణీగారికంటె మించిన సౌందర్యం ఎవరి కుంది చెప్పండి.

రద—ఏం! మీ రాణీగా రంటున్నావేం కొంపదీసి?

విలా—అమ్మా, అలా అనుమానం కలిగింది నాకు: మీరు రాణీవారి మంత్రిణులు కారు గదా?

రద— పోనీ. నీ మాటెందుకు కాదనాలి. అలాగే అనుకో.

విలా—అందుకనే మీరు నన్నింత పూరికే పొగడుతూన్నారు.

రద—ఒట్టు! పిల్లా, ఒట్టు! అలా అనుకోకు. పైగా, నిన్ను ఇంకా సరిగా వర్ణించలేకపోయినందుకు నన్ను నీవు మన్నించాలి.

విలా—అయితే మీకు నా నమస్కారాలు.

రద—"నిరంతర నిత్యయౌవన సుఖీభవ" అని ఆశీర్వదిస్తున్నాను. కాని, పిల్లా! ఓమాట: నీలాంటి దివ్య సుందరవిగ్రహాన్ని కడుపున గని మీ అమ్మ మఱోపిల్లను పెంపుడెందుకు చేసుకుంది?

విలా—అది మా కులం కట్టుబాటు.

రద—ఇదేం కట్టుబాటే?

విలా—మాయింటి ఆచారమటమ్మా అది: తరతరంగా వస్తూంది.

రద—కావచ్చును—కాని—

విలా—ఏదో పెద్ద వ్యూహంతోనే చేసుంటుంది మా జిత్తులమారిముండ. దృష్టి బలిపోరాని కని ఎవరితోనో అంటున్నది ఓమారు.

రద—ఆ పెద్దదాన్ని వూర్కే ఇలా నిందించకు. ఇంత సంపాదించి నీకిచ్చి, పైగా రాజును నీయింటి దాసుణ్ణి చేసింది.

విలా—అమ్మా, దీంట్లో దాని సంపాదనేమాత్రం లేదు. దాని సంపాదన తానే రాగిడబ్బు లేకుండా వ్యయపెట్టుకుంది. ఈ సౌభాగ్య మంతా, అదిగో! శ్రీవారి ఆకోర మీసాన్ని వెలిగించే ఆ చిఱునవ్వే.

రద—ఆలాగా! అమ్మాయీ! మరి చాను, ఈ చిత్రపటం ఎవరిచేత వ్రాయించావు?

విలా—ఎవరిచేతెందుకు? నేనే వ్రాశాను.

రద—నువ్వా: నిజంగాను? ఎంత రమ్యంగా చిత్రించావు పిల్లా నీవు! ఎన్నాళ్లయింది?

విలా—శ్రీ వారి కల్యాణానికి పూర్వం.

రద—నిన్ను చేపట్టకముందే?

విలా—అవును. ఒకదినం వారు వేటకు పోతూవుంటే హఠాత్తుగా చూశాను. వెంటనే ఆమూర్తిని హృదయఫలకంమీద హత్తుకొన్నాను: తర్వాత ఆపటంమీదికి వేరుచేశాను-అంతే.

రద—అందుకనే నీరచన ఇంత సజీవంగా వుంది. కాని, ఆ నేత్రాలుమాత్రం మఱింత విశాలంగా చిత్రించావేమో నని అనిపిస్తూందే-అంతే.

విలా—క్రీడోత్సాహంలోవున్న నేత్రాలవ్వి. అవ్వే, నన్ను వెన్నంటి వేటాడి జయించినాయి. తర్వాత ఎప్పుడూనూ అంత భాసమానంగానే నాకు కనపడ్డాయి.

రద—ఎంతచక్కగా విప్పిచెప్పావే: సంతోషం! సరే! నిన్నేమో వారు విలాసార్థం పోయి జయించారు: నువ్వు వారి నెప్పుడు జయించావు?

విలా—వారిఎదట నే నభినయించినప్పుడు.

రద—అదెప్పుడు?

విలా—మేజువాణీలో.

రద—అంటే?

విలా—ఊరేగింపు టుత్సవం తర్వాత దర్బారులో.

రద—ఓహో! ఆదినం వచ్చిన మేళం మీాదా?

విలా—అవును.

రద—అదే నిన్ను శ్రీవారు ప్రథమంలో చూట్టంకాబోలు!

విలా—ఏమో! ఆలాగనే అనుకుంటాను. నేపాడిన మువ్వగోపాలపదం వారికి నామీాద ఎంతో జాలికలిగించిందట.

రద—ఆ పదమేమిటే, పదం?

విలా—"ఎవడే వాడు పవ్వళించిన వేళ? అన్న పదం.

రద—తప్పకుండా ఆ పల్లవితోనే ముగ్ధులై వుంటారు రాజుగారు.

విలా—కాదుట: తర్వాత చరణాల్లో "వీథి వారలెల్ల వింతచూచుటె కాని, దాదూ ఫిరాదూలు ధరణీలో లేవాయె" అభినయించినప్పుడు నా కోడిపోయ్యారట.

రద—తేలింది. కాబట్టి ఇద్దర్లోనూ ముందోడిపోయింది నీవన్న మాట. అంతేగా? అయితే మీా సంయోగం గాఢమైన రసపాకంలోనే పడ్డది.

విలా—ఇంటికొచ్చి వోణీ విప్పానో లేదో రాజుగారి షలికొట్టు, వచ్చి మీా రిందాక నిలబడ్డారే, అక్కడ నిలబడ్డాడు.

రద—ఓహో! దొంగముండావాడు మైత్రేయుడా నీకు దూత?

విలా—నాదూత కాదు, రాజదూత. రాజు పట్టలేని మోహంతో ప్రచ్ఛన్నంగా వేంచేసి క్రింద నున్నట్లు వెంటనే నా చెవులోవూదాడు. ఏంచేసేది? నాఅదృష్టాన్ని నేను నమ్మలేక కొయ్యలా నిలబడ్డాను.

రద—వెంటనే గుర్తడిగావు కాబోలు, అంతేనా?

విలా—మరేం జేసేది? ఛంగున రాజముద్రికను చూపించాడా మంత్రగాడు. హృదయం ధక్కాక్రమోతగా కొట్టుకోటం మొదలెట్టింది. భయమేసింది. దేహమంతా గగుర్పొడిచింది. ఒళ్లు తెలియలేదు. క్రిందికి దిగివెళ్లాను.

రద—వోణీ లేకుండానే?

విలా—ఏమో వొళ్లు తెలియదని చెప్పితినిగా. నమస్కరించి వాకిట నిలబడ్డాను. కంట నీరు కమ్మింది. రాజు లేచి వచ్చి చేయి పట్టుకొని "ఏదీ నీ ఫిర్యాదీ" అన్నాడు, పాదాలమీాద వ్రాలాను

రద—తర్వాత?

విలా—తర్వాత ఏముంది! ఆశయ్యాతలాన వారు నా నేత్రాలు ముద్దెట్టుకుంటున్నప్పుడు మళ్లా నావొళ్లు నాకు తెలిసింది.

రద—మరి నీ ఫిర్యాదీ చెప్పావా?

విలా—ముద్దాయీాలు తమరే నని చెప్పాను.

రద—తర్వాత?

విలా—ఇదేమిచోద్యమమ్మా ? ఇంకా తర్వాత ఏముంది ? ఈదినంవఱకు తర్వాత నేది మా యిద్దఱికీ లేకుండాపోయిందని క్లుప్తంగా చెప్తాను.

రద—ఏం ఈ దివ మ టున్నావు.

విలా — మహాత్ము లూరికే రారని సామెతలేదమ్మా ? శశి బింబిస్తూవున్న నిర్మలోదకంలా ఏ అలజడి లేకుండా వుంది మా అన్యోన్య ప్రేమజీవనం. మఱి మీ రొచ్చిన పనేమో చెప్పరూ ?

రద—నీ అవ్యక్తభోరణిన పడి నిన్ను పూర్ణముగా మోహించి నేను కర్తవ్యం మఱచినందుకూ, నీవు జ్ఞప్తికి తెచ్చినందుకూ నీకు నా అభివాదాలు.

విలా—మీరు పెద్దలు. న న్నలా అనటం సమంజసంగా లేదు మీరు వచ్చినపని విచారించక ఇంత కాలయాపన చేసినందుకు నన్నే మీరు క్షమించాలి.

రద—నీ నమ్రభావానికి ఎంతో ఆశ్చర్యంగా వుంది నాకు. నీ పావనరక్తం నిన్ను పతితపావనిగా చేస్తూంది,

విలా—శ్రీవారు వచ్చేవేళ కూడా అయింది. మీపనేమిటో చెప్పండి.

రద—ఓ చిన్నవృత్తాంతం చెపుతాను ముందు. "ఊ" కొడతావు ?

విలా—ఆహా! మీ రేంచెప్పినా వింటాను.

రద—మన పట్నంపక్క గ్రామంలో ఓ గొప్ప ధనికుడు మఱోగొప్పఇంటిబిడ్డను వివాహం చేసుకొన్నాడు.

విలా—క్షత్రియకులమా ?

రద—కాదులే ! రైతుబిడ్డ. నిషేక ముహూర్తం కానిచ్చుకొని ఇంటికి భార్యను తీసుకొచ్చాడు.

విలా—సరే, తీసుకొచ్చాడు.

రద—తన యింటిదగ్గరా అచ్చటా ముచ్చటా జరగ్గలా లేదా?

విలా—అమ్మా! కాదని ఎవరంటారు?

రద—శోభన గృహంలో చేసుకొన్న భార్య శయ్యమీదుంది - ముత్తయిదువులంతా వుల్లాసంగా వున్నసమయం !

విలా—కాదూ మఱి!

రద—ముహూర్తం మించిపోయింది: భర్త పరారయినాడు. అమ్మలక్కలంతా ఇండ్లకుచేరారు. అప్పుడాభార్య కెలావుంటుందో చెప్పు.

విలా—ఎంతచిత్రం! ఏమో ఎప్పుడూ నావూహకు తగలని విషయం చెప్పారు. కానీ: రాజుగారీదినం రాకపోతే నా కెలా వుంటుందో నేచెప్పగలను గాని, ఈ విషయాలు నాచాత గావు.

రద—చూశావు? పరారై ఎన్ని నెలలకూ రాలేదు, ఆ మగధీరుడు.

విలా—ఏం ఎందువల్ల ?

రద—ఎందువల్లా? ఓ వారకాంతను చేపట్టి, కృశిస్తూవున్న ఆ భార్యావేపు కన్నే వేయకుండా, ఈ పట్నంలో కులుకుతూ వున్నాట్ట మఱి అక్కడ ఆభార్యాగతేమిటో చెప్పు.

విలా—చెప్పలేను గాని ప్రయత్నిస్తాను. భర్త వచ్చేవరకు వాంఛల్ని చంపుకొని దూపాన్ని మనస్సులో చిత్రించుకోటం మంచిది.

రద—మ ఆ భార్య నీలాంటి చిత్రకారిణి కాకపోతే ?

విలా—వియోగం అనుభవించక తప్పదనుకొంటాను.

రద—చెప్పవే ? ఎంతకాలం ఈవుప్పూపులుసూ తినే స్త్రీ అనుభవించగలదో ?

విలా—తాను గట్టిగా తల్చుకుంటే ఏ స్త్రీ అయినా యావజ్జీవం అనుభవించగలదనుకొంటాను. ఈ విషయంలో అబలలంకాము, సబలలం మన మంతా. పురుషులకే ఈ సాధన చేతకా దనుకొంటాను

రద—మహా చక్కగా చెప్పావే! కాని, యిదిచేతకానివాళ్లకు తరణోపాయం ఏమిటని మళ్లా నిన్నడుగుతాను.

విలా—ఏదో కొంతవఱకు చెప్పాను గాని ఈ సమస్య నేను విప్పలేను. అట్టివాళ్లకు ప్రాణత్యాగమే శరణ్య మేమో!

రద—అంతకన్న పాపకార్యం లేదని మన ధర్మశాస్త్రం చెపుతూందిగా ?

విలా—అమ్మా, ఇక మీకు నమస్కారం! జవాబు చెప్పలేని యిరకాటంలోకి దించారు. మఱి మీరు వచ్చిన పని చెప్పండి. చాలా ఆలస్య మైంది.

రద—ఇదే.

విలా—అంటే ?

రద—ఆ రైతే రాజు. వియోగాగ్ని సహించలేక, గత్యంతరం తోచక, ప్రాణత్యాగ పాపానికి జంకి కృశించిపోతూవున్న శ్రీరాణీవారు తనమాటగా చెప్పమన్నారు.

విలా—రాణీగారా? నాతోనా? ఏమని ?

రద—"నిమేషమాత్రమే చవిచూచిన నాఅమృతభాండం విధివ్రాతకొద్దీ నీకు కైవసమైంది. నా వ వంతలు గ్రహించి, దాన్ని నీవొక్క రాత్రికైనా ప్రసన్నను చేయుమని వేడుకోలు" అని.

విలా—అమ్మా! అమ్మా! ఎంతమాట! ఎంతమాట! ఆ అమృత స్వరూపాన్ని—ఆ కామధేనువును—ఆ విలాసమూర్తిని— నేను దొంగిలించానా? ఎంతమాట? ఎంతమాట? నా అదృష్టంవల్ల లభ్యమైన ప్రేమమూర్తులే వారు నాకు! ఇది నాకు కాని పని, నాచేత గాని పని. మా నిర్మల హ్రదంలో రాయి రువ్వారు మీ రీ క్షణం. మా ప్రేమలతకు వేళ్లు తెగ్గొట్టి రక్తం పోశారు. ఈ విషయమని తెలిసుంటే సంభాషణ యింతదూరం రానిచ్చేదాన్నే కాను. ఎంత తెలివితక్కువ! ఎంత తెలివితక్కువ! కానివ్వండి. అమ్మా, జరిగిం దేదో జరిగిపోయింది. మీరు క్రిందికి పోయి, మాఅమ్మదగ్గిర వుండండి. నే నిప్పుడే వచ్చి జబాబిచ్చి పంపుతాను.

రదనిక క్రిందికి పోయినవెంటనే విలాసవతి రాజుగారి చిత్రపటం కన్నీటిధారతో క్రిందికిదించి, వక్షస్థలానికి చేర్చుకొని, ముద్దాడుకుంది. "రాజశిఖామణీ! చిత్తహరుడా! మనోవల్లభా! ఈనాటితో

ఋణముతీఱెనా ?" అని కలస్వనంతో వూ రికే వాపోయింది. సౌఖ్యాలు బుద్బుదాలని తెలివితెచ్చుకొని పటం వెనక్కుత్రిప్పి మూల పడ్డ తనకుంచెలను తీసి ఓపద్యాన్ని వ్రాసి క్రిందికి దిగివచ్చి

"అమ్మా ! మీరు త్వరగా వేంచె య్యాలె. "నేను పంపగలిగిన అమృత భాండ మిదే"నని యీ పటాన్ని రాణీవారి కిచ్చి నా నమస్కారాలు అర్పించండి. వెనుక వైపున చిత్రించిన పద్యాన్ని మీరుమాత్రమే చదువుకోండి. బాసచేసి వివరమడిగితే రాణీ వారికి దాని పరమార్థం చెప్పండి. మగవారి కంటబడితే పెడర్థాలు తీస్తారు గనుక దీని నెవ్వరికీ చదవమని యివ్వకండి. ఇంతకు మించిన పనేమైనా చేయాల్నని నాకున్నా, అదుగో ! ఆమండ నాగొంతుపిసికి శ్రీ రంగ నాథుడి కోనేరులో పడత్రోస్తుందని విప్పి చెప్పండి. సమస్కారం."

అని బొట్టుపెట్టి తాంబూలం చేతికిచ్చింది.

కార్యం సాధించలేనందుకు వగస్తూ, గడగడ వణకుతూ, వేశ్యా చిత్రితాన్ని చీర చాటుచేసి, ఉస్సూరంటూ బైటపడ్డది రదనిక.

"నే చెప్పలా ? మీ ఆడవాళ్లకున్న తెగులెందుకు పోని స్తావు? ఈపాడువీధిలో జాగరణ చేసిచేసి కళ్లూ, కాళ్లూ పీక్కో పోతున్నాయి. కార్యమేమైనా సానుకూలం చేశావా మఱి" అన్నాడు వసంతుడు.

వెంటనే మెళ్లో హారంతీసి "ఆడవాళ్లే ఆడవాళ్లని జయించలేకపోతే ఈ కాను కెందుకు నాకు"! అంటూ భర్త మెళ్లో వేసింది.

"మఱి నామెళ్లో ఎందు కేశావు దీన్ని ?" అన్నాడు వసంతుడు.

"మాచేత గాంది మీాది. మీా స్నేహితుడు మైత్రేయుడేటయీా మైత్రి కల్పింది. మళ్లా మిత్రభేదం అత గాడి వల్లనే



"నేను పంపగలిగిన అమృతభాండ మిదే"

కావాలి. రహస్యం చెప్తాపడండి. అందాకా మీవద్దనే వుంచండి హారాన్ని" అంది రదనిక.

*   *   *   *

వసంతుడూ, రదనికా రాజభవనం చేరారు.

శోభనగృహంలో కళావతి ఎన్నడూ లేని గాఢసుషుప్తిలో "నాథా! నాథా!" అని పలవరిస్తూవుంది. రదనిక పటాన్ని గోడకు తగిలించి ఆభరణాల్ని ఝుళిపించి ధ్వని చేసింది. చివాల్ని లేచి అరుణనేత్రాల్తో ధూళికను గుటిచేసి "పండా, పచ్చా" అని అడిగింది కామశోషిణి కళావతి.

"అమ్మా, దొరకారమే! త్వరలోనే పండుతుంది" అంది రదనిక.

కళా—ఓసీ నానాథుడా? నానాథుడి చిత్రపటమా అది? ఇదెక్కడిది?

రద— అమ్మా, వారి చిత్రపటమే! ఇదే మీ అమృతభాండ మని ఆ భోగం చిన్నది పంపించింది.

కళా—ఇదేమిటే నీపందు?

రద—త్వరపడకమ్మా! త్వరపడకు. ఏశుభముహూర్తానికి శ్రీవారు మిమ్మ వఱచిరో ఆ ముహూర్తానికే మిమ్ము జ్ఞప్తికి తెచ్చుకొంటారు. ఈ రాత్రి మూడోయామానికి వారిక్కడికి రాకతప్పదు: లేకుంటే, ఈ కృపాణంతో నేను పొడుచుకొని చచ్చిపోతాను.

కళా—ప్రాణప్రియా, రదనికా, ఇటు రా (అని దగ్గరకు తీసి నుదురు ముద్దు పెట్టుకొని). అంత చక్కనిదిటే విలాసవతి?

రద— ఏం చెప్పనమ్మా! నిజంగా చక్కనిచుక్కే! సందేహ మేముంది? కాని మీ కెక్కడి సాపత్న్యమమ్మా? దాంది బ్రాహ్మణ కళ! మీది రాచకళ! దాన్ని పరీక్షగా కొంతసేపు చూడొచ్చు; మిమ్ము చూస్తూనే కళ్లు మూతలుపడుతాయి. అది చంద్రబింబం; మీరు సూర్యబింబం.

*   *   *   *

ఓ పానశాలలో వసంతుడు మైత్రేయుణ్ణి వెదకి పట్టుకొన్నాడు. వెంటనే అతగాడు రాజును వుద్యానవనంలో కక్కించుకొన్నాడు. కొంత సంభాషణలోకి దించాడు. విలాసవతి అట్టుపుట్టానవాళ్లన్నీ తిరగేసి చెప్పాడు. అంతే.

*   *   *   *

రాత్రి మూడోయామాన ఖిన్నవదనంతో చిన్నపోయి కళావతిశయ్యాసదనం ముందు విజయరామరాజు నిలబడ్డాడు. మైత్రేయుని భుజంమీదఒక చెయ్యివుంచాడు: రెండో హస్తం రదనిక పట్టుకుంది. మెల్లమెల్లగా తలుపుతట్టూ "దేవీ! దేవీ! విలంబనాలు సైరించి, తలుపులు తెఱచి, ప్రసన్నురాలవు కమ్ము" అంది రాచకార్యతంత్రిణి రదనిక. కిటకిటా తెఱవబడ్డాయి తలుపులు. అరుణవదనంతో పాదాలమీద వ్రాలబోయ్యే అర్ధాంగిని రాజు చివాల్న తన వక్షస్థలాని కంకించుకున్నాడు.

(సశేషం)